నమస్తే తెలంగాణ

# ఆదిలాబాద్ - నిర్మల్

5 | నిజామాబాద్ బుధవారం 18 డిసెంబర్ 2024 | ADILABAD NIRMAL




నిర్మల్ అర్బన్ : అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తూ..



ఖానాపూర్‌లోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు బైక్ ర్యాలీగా వస్తున్న జాన్సన్ నాయక్, పార్టీ శ్రేణులు



ఇంద్రవెల్లి : అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ..

## లగచర్ల ఘటనపై

# ఆగ్రహ జ్వాల

### అక్రమ కేసులు, థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై మండిపాటు

- కేటీఆర్ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహాలకు వినతులు
- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణుల నిరసనల హోరు




బైంసా పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి సమర్పించి మాట్లాడుతున్న ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు



గుడిహత్నూర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తూ..

ఆదిలాబాద్, డిసెంబరు 17(నమస్తే తెలంగాణ) : లగచర్ల రైతులపై అక్రమ కేసులు, థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించినందుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గంలోని అన్ని మండలాలతోపాటు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్, ఇంద్రవెల్లి, ఆసిఫాబాద్ నియోజకవర్గం నార్నూర్ మండలంలో నిరసనలు కొనసాగాయి. ఆదిలాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తోపాటు జిల్లానాయకులు పాల్గొన్నారు. జిల్లాలోని మండలాల్లో జరిగిన నిరసనలో మండల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

#### నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త రాం కిషన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. భైంసాలో మంగళవారం బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకులు విలాస్ గాదేవార్, డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, లోలం శ్యాంసుందర్ వినతి పత్రం అందించారు. ఖానాపూర్‌లోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం నుంచి పాత బస్టాండు వరకు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.



ఎదులాపురం : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

## నిర్మల్ జిల్లాకు నారీశక్తి అవార్డు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 17 : నిర్మల్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు జాతీయ స్థాయి అవార్డు లభించింది. మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన నారీ అవార్డు కార్యక్రమంలో జలశక్తి కేంద్ర మంత్రి రాజ్‌భూషణ్ చేతుల మీదుగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి విజయలక్ష్మి, డీపీఎం విజయలక్ష్మి అందుకున్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుంచి నిర్మల్ జిల్లాకు నారీ శక్తి అవార్డు రావడం గర్వకారణం. కాగా.. రన్నర్‌గా రాజస్థాన్ రాష్ట్రం అవార్డు దక్కించుకుంది. నిర్మల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో కొండాపూర్‌లో నిర్వహిస్తున్న సేంద్రియ ఎరువులతో సమీకృత వ్యవసాయం, వరి కుచ్చులు, జిల్లాలో మహిళల



కేంద్ర మంత్రి రాజ్‌భూషణ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డీఆర్డీవో విజయలక్ష్మి

ఆర్థికాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, మహిళల సంఘాలకు రుణాల పంపిణీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేశారు.

## మైనార్టీ గురుకులంలో వైద్యశిబిరం

సారంగాపూర్, డిసెంబర్ 17 : జామ్ చించోలి(బి) మైనార్టీ గురుకులంలో సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అత్యవసర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేదవ్యాస్ విద్యాలయంలో 80 మంది విద్యార్థులకు విరోచనాలు కావడంతో చికిత్స అందించారు. నలుగురికి విరోచనాలు కొంచెం అధికం కావడంతో వారిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ఫుడ్ పాయిజన్ కారణంగా విరోచనాలు అయినట్లు ప్రచారం జరగడంతో వేదవ్యాస్ సిబ్బందితో కలిసి వైద్య శిబిరం నిర్వహించి చికిత్స అందించారు.

#### డీఎంహెచ్‌వో తనిఖీ

చించోలి(బి) మైనార్టీ గురుకులాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్, ఆర్ఎల్‌సీ అధికారి జ్యోతి తనిఖీ చేశారు. వంట గది, భోజనశాల, పాలు, కూరగాయలను పరిశీలించారు. ఘటనపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన, వేడి, రుచికరమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఇందులో ప్రిన్సిపాల్ ప్రకాశ్, వార్డెన్ ఇంతియాస్, మాజీ కౌన్సిలర్‌లు రఫీ హైమద్ ఖురేషి, ఉస్మాన్‌నుమైందా, పేరోజ్ పాల్గొన్నారు.



మైనార్టీ గురుకులంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వేదవ్యాస్



## సీఎం సారూ.. చాయ్ తాగండి..
# సమస్య పరిష్కరించండి

ఖాళీ టీ కప్పులతో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ఎదులాపురం, డిసెంబర్ 17 : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను చాయ్ తాగే సమయంలోపు పరిష్కరిస్తామని ఏడాది క్రితం ఇచ్చిన హామీ సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయడం లేదంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆందోళనలో మంగళవారం ఎన్టీఆర్ చౌక్‌లో ఖాళీ టీ కప్పులతో నిరసన వ్యక్తం చేశారు. సీఎం సారూ.. చాయ్ తాగండి.. మా సమస్యలను పరిష్కరించండి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు ప్రియాంక, దీప్తి, మల్లిక, నవీన, కవిత, పార్థసారథి, కేశవ్, వెంకటి, శ్రీకాంత్ పాల్గొన్నారు



## భోజన కార్మికుల రాస్తారోకో

బస్టాండ్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ఎదులాపురం, డిసెంబర్ 17 : పెండింగ్‌లో ఉన్న 11 నెలల బిల్లులను వెంటనే విడుదల చేయాలని మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గంటపాటు రాస్తారోకోతో వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. పోలీసులు ఆందోళనకారులను సముదాయించడంతో వారు రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న, నాయకురాళ్లు సంగీత, రేఖ, కవిత, లక్ష్మి, సమీన, నఫీజ్, గంగామణి పాల్గొన్నారు.

## చలి మంట కాగుతూ
# చదువులు

బోథ్, డిసెంబర్ 17 : ఆదిలాబాద్ జిల్లాను చలి వణికిస్తున్నది. వారం రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సింగిల్ డిజిట్ కూడా టెంపరేచర్ దాటడం లేదు. సోమవారం ఆరు డిగ్రీలు నమోదు కాగా.. మంగళశారం ఐదు డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. బోథ్ మండల కేంద్రంలో ఓ ఇంటి వద్ద మంగళవారం రాత్రి విద్యార్థులు చలిమంట కాగుతూ హోం వర్క్ చేసుకుంటున్నారు.



బోథ్‌లో చలిమంట కాగుతూ హోం వర్క్ చేసుకుంటున్న విద్యార్థులు



నార్నూర్ పాత ఎంపీడీవో కార్యాలయ గదిలో నిరుపయోగంగా ఉన్న కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు

## కేసీఆర్ కిట్ల పంపిణీ ఎప్పుడు?

నార్నూర్, డిసెంబర్ 17 : యువతను క్రీడ ల్లో ప్రోత్సహించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందించింది. ఇందులో భాగంగా నార్నూర్ మండలంలోని 23 పంచాయతీలకు 15 నెలల క్రితం 103 కిట్లను మంజూరు చేసింది. ఇందులో సగం వరకు పంపిణీ చేశారు. మరో సగం వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంపిణీ చేయడం ఆపేసింది. దీంతో ఎంపీడీవో కార్యాలయంలోని ఓ మూలన పడి ఉన్నాయి. ఎంపీడీవో జవహర్‌లాల్, సూపరింటెండెంట్ రాథోడ్ గంగాసింగ్‌లను అడుగగా.. బదిలీపై వెళ్లిన వారు పంపిణీ చేయలేదని తెలిపారు.

## బతుకమ్మ ఆడి.. భరోసా కోరి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 17 : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసన మంగళవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకున్నది. నిర్మల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపడుతున్న నిరవదిక సమ్మె వద్ద మహిళలు, పురుషులు బతుకమ్మ ఆడి, భరోసా ఇవ్వమని కోరారు.కాగా.. ఎంఈవోలు దీక్షా శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు